భక్తిశ్రద్ధలతో శరన్నవరాత్రి ఉత్సవాలు


కుత్‌బిగూడ పోచమ్మ గల్లీలో..


ఉస్మాన్‌గంజ్ అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న ఆనంద్‌కుమార్‌గౌడ్ తదితరులు

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శనివారం అమ్మవార్ల ఆలయాల్లో, మండపాల వద్ద కుంకుమార్చనలు, అభిషేకాలు, అన్నదానాలు నిర్వహించారు. అమ్మవార్లను రోజుకో రూపంలో అలంకరించి భక్తులు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున్న అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


మహాచండీ హోమంలో ఎన్‌బీఎస్ అధ్యక్షుడు మదిర సత్యనారాయణ తదితరులు


పూజల్లో బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్ తదితరులు


ఎగ్జిబిషన్‌లో గర్బా దాండియా ఆడుతున్న దృశ్యం


వేడుకల్లో ఎమ్మెల్యే రాజాసింగ్, సదానందం గుప్తా


పూజలు చేస్తున్న వెంకటేశ్, శోభ దంపతులు


ఉత్సవాల్లో బీఆర్ఎస్ నాయకుడు ఆశీష్‌కుమార్ యాదవ్


చుడీ బజార్‌లో..


పూజల్లో సంఘ సేవకుడు శ్రీనివాస్


విజయనగర్‌కాలనీ శాంతినగర్‌లో..


వినాయక్‌నగర్ నవ జ్యోతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


సుల్తాన్‌షాహీ కవేలికమాన్‌లో నవభారతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..


లాల్‌దర్వాజా మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న తహసీల్దార్ జయమ్మ


అంబికానగర్‌లో..


దూద్‌ఖానాలో..


కంచన్‌బాగ్ డీఆర్‌డీఓ టౌన్‌షిప్‌లో..

క్లుప్తంగా...

సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీగా బాలస్వామి



గోల్కొండ: సౌత్ వెస్ట్ జోన్ డీసీపీగా బి.బాలస్వామి నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆయన మెహిదీపట్నంలోని డీసీపీ కార్యాలయంలో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. నేరాల నియంత్రణ కోసం అందరితో కలిసి పని చేస్తామని ఆయన అన్నారు.

గోషామహల్ కాంగ్రెస్ టికెట్ కేటాయించాలి


ఎం.ఎ.ఇర్ఫాన్

చాంద్రాయణగుట్ట: గోషామహల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ తనకు కేటాయించాలని చాంద్రాయణగుట్ట సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎం.ఎ.ఇర్ఫాన్ కోరారు. ఈ మేరకు పార్టీ సీనియర్ నేత నిరంజన్‌కు తన దరఖాస్తు పత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. నగరంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న రాజాసింగ్‌ను ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. తనకు ఆ స్థానంలో బీ ఫారమ్ ఇచ్చినట్లయితే రాజాసింగ్‌ను ఓడిస్తానన్నారు.

తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ క్వార్టర్స్‌లో ఆర్య వారియర్స్



గోల్కొండ: తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ మూడో సీజన్ హోరాహోరీగా సాగుతోంది. టైటిల్ ఫేవరెట్ ఆర్య వారియర్స్ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. కల్వకుంట్ల నర్సింగ్‌రావు ఓనర్‌గా ఉన్న ఈ టీమ్‌లో వికాస్ రెడ్డి, వీరన్‌బాబు, ఫహీమ్, నాగిరెడ్డి యర్రం, రమేశ్ బాబు కీలక పాయింట్లు సాధించారు. కీలక మ్యాచ్‌లో 18.5 పాయింట్లు సాధించి క్వార్టర్ ఫైనల్ బెర్తు ఖాయం చేసుకుంది. మిగిలిన ప్లేయర్స్‌లో దీపక్ సింగ్ ఠాకూర్, చక్రధర్ కూడా రెండేసి పాయింట్లతో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు. టోర్నీ ఆరంభం నుంచీ నిలకడగా రాణిస్తున్న ఆర్య వారియర్స్ ప్రదర్శనపై ఆ జట్టు ఓవర్ కల్వకుంట్ల నర్సింగ్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. యువ గోల్ఫర్లకు తెలంగాణ ప్రీమియర్ గోల్ఫ్ లీగ్ చక్కని వేదికగా నిలుస్తోందన్నారు.

రంగనాథ ఆలయంలో మరమ్మతులు షురూ

జియాగూడ: చరిత్రగల రంగనాథస్వామి ఆలయంలో మరమ్మతులను వేగవంతంగా కొనసాగిస్తున్నారు. వైకుంట ఏకాదశి ఉత్సవాల వరకు పనులు పూర్తవుతాయని ఆలయ ప్రతినిధి శృంగారం శేషాచార్యులు తెలిపారు. ఆలయంలో మరమ్మతులతో పాటు అదనపు నిర్మాణాలను కూడా చేపట్టడం జరిగిందన్నారు. ఆలయ పురాతన రాజగోపురాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రహరీపై శ్రీ మహావిష్ణు, అష్టలక్ష్మి దేవతా విగ్రహాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రంగనాథుడి సేవకోసం ప్రత్యేకంగా గజ, హన్మంత, గరుడ, శేష, అశ్వాలను, పల్లకీ వాహనాలను కూడా ప్రత్యేకంగా తయారు చేయిస్తున్నట్లు శేషాచార్యులు, బద్రీనాథచార్యులు తెలిపారు.


మరమ్మతుల ఏర్పాట్లను వివరిస్తున్న ఆలయ ప్రతినిధి శేషాచార్యులు

పని చేసే వారికే ప్రాధాన్యమివ్వాలి

గోల్కొండ: పని చేసే వారికి ప్రాధాన్యతను ఇచ్చి ప్రజలు విశ్వసించే వారికే టికెట్లు కేటాయించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు కురాకుల కృష్ణ అన్నారు. శనివారం ఆయన ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యురాలు దీపక్‌దాస్ మున్షిని కలిశారు. కార్వాన్‌లో కాంగ్రెస్‌కు మంచి క్యాడర్ ఉందని నియోజకవర్గం పరిధిలోని ప్రజలతో సత్సంబంధాలు వీరందరికీ ఉన్నాయని ఆమెకు వివరించారు. అయితే ఐదేళ్లుగా కనీసం ఒక్క కాంగ్రెస్ సమావేశం కూడా నిర్వహించని వ్యక్తికి కార్వాన్ నుంచి టికెట్ ఇచ్చారని వారు ఆమెకు వివరించారు. దీపక్‌దాస్ మున్షి మాట్లాడుతూ.. నిజమైన కార్యకర్తలకు పార్టీలో పెద్దపీట వేస్తామని దరఖాస్తు చేసుకున్న వారందరిలో ఒకరికే టికెట్ ఇవ్వడం సాధ్యమని ఆమె అన్నారు. కాంగ్రెస్ గ్రేటర్ ఇన్‌చార్జి మన్సూర్ అలీతో ఫోన్‌లో మాట్లాడి కార్వాన్ అభ్యర్థి ఎంపికపై సీనియర్ నాయకుల నుంచి అభ్యంతరాలు వస్తున్నాయని ఈ విషయంపై కమిటీ వారితో మాట్లాడాలని ఆయనకు సూచించారు.

అవార్డుల ప్రదానం


అవార్డులను ప్రదానం చేస్తున్న ఇన్‌స్పెక్టర్ శంకర్ తదితరులు

అబిడ్స్: రామాయణ్ మేళాలలో అవార్డులను ప్రదానం చేశారు. విజేతలైన పలువురికి బేగంబజార్ ఇన్‌స్పెక్టర్ శంకర్, ఎగ్జిబిషన్ సొసైటీ కార్యదర్శి హన్మంతరావు, ఇతర ప్రతినిధులు సురేందర్‌రెడ్డి, గోవింద్‌రాఠి శనివారం అవార్డులు అందజేసి అభినందించారు.

యువత సేవా కార్యక్రమాలు నిర్వహించాలి

గోల్కొండ: యువత సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సౌత్ వెస్ట్‌జోన్ డీసీపీ మహ్మద్ అశ్వాక్ అన్నారు. శనివారం కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ యువజన నాయకుడు ఇమ్రాన్ ఆలీ ఖాన్ ఆయనను కలిశారు. ఈ సందర్భంగా మహ్మద్ అశ్వాన్ మాట్లాడుతూ.. పీస్ అండ్ మైత్రి కమిటీలలో యువకుల సంఖ్య నామమాత్రంగానే ఉందని చదువుకున్న వారు, యువ వ్యాపారులు మైత్రి కమిటీలలో సభ్యత్వం తీసుకోవాలన్నారు. దీంతో వారు పోలీసులు, సాధారణ ప్రజల మధ్య వారధిగా తయారవుతారన్నారు. మైత్రి కమిటీ సభ్యులుగా మారిన యువకులు తమ ప్రాంతంలో నేరాల నియంత్రణకు పోలీసులు చేపడుతున్న పనులకు మద్దతు తెలుపుతూ ఉండాలన్నారు. సీసీ కెమెరాలు లేని ప్రాంతాల్లో వాటి ఏర్పాటుకు యువకులు సహకరించాలని ఆయన అన్నారు.


డీసీపీతో ఇమ్రాన్ ఆలీఖాన్

ఉస్మానియాలో ఆయుధ పూజ

అఫ్జల్‌గంజ్: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని ఉస్మానియా ఆస్పత్రిలో ఆయుధ పూజ నిర్వహించారు. ప్లాస్టిక్ సర్జరీ, యూరాలజీ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్స్ తదితర విభాగాల్లో వేర్వేరుగా నిర్వహించిన పూజల్లో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బీ. నాగేందర్, ప్లాస్టిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగప్రసాద్, యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ మల్లికార్జున్, జనరల్ సర్జరీ, ఇతర వైద్య నిపుణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి ప్రసాద వితరణ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా సిబ్బంది సూర్యప్రకాశ్, రవిగౌడ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న సిబ్బంది సూర్య ప్రకాశ్, సిబ్బంది

25న దసరా మహిళా సమ్మేళనం

సుల్తాన్‌బజార్: ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా దసరా మహిళా సమ్మేళనాన్ని శ్రీ హస్తినా మహిళా మండలి, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ మహిళా సాధికారత సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నవదుర్గ సమ్మాన్ కార్యక్రమాన్ని ఈనెల 25న లుంబినీ పార్కులోని బోట్‌క్లబ్‌లో నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షురాలు డాక్టర్ ఎర్రం పూర్ణశాంతిగుప్తా తెలిపారు. శనివారం కోఠిలోని సంఘం కార్యాలయంలో దసరా మహిళా సమ్మేళనం పోస్టర్‌ను మహిళా సాధికారత సంఘం అధ్యక్షురాలు శశిశ్రీ, జయంతిలతో కలిసి ఆమె ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దసరా పండగను పురస్కరించుకుని మాకు మేమే అనే నినాదంతో నవదుర్గ సమ్మాన్ కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ రంగాల్లో సమాజంలో మహిళల సాధికారత కోసం పాటుపడుతున్న తొమ్మిది మంది మహిళలను ఎన్నుకుని వారిని ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు.


సమ్మేళన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శశిశ్రీ, పూర్ణశాంతి గుప్తా తదితరులు

బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధుల్లోని అన్ని ప్రాంతాల్లో బతుకమ్మ సంబరాలు జోరుగా సాగుతున్నాయి. బస్తీలు, కాలనీలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రుల్లో సైతం ఘనంగా బతుకమ్మ సంబరాలు చేస్తున్నారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. – అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


మెహిదీపట్నం సరోజిని ఆస్పత్రిలో..


సిటీ సివిల్ కోర్టులో..


మెహిదీపట్నం ఆర్టీసీ డిపోలో..



జియాగూడలో.. ఉప్పల శ్రీనివాస్‌గుప్తా


వేడుకల్లో డైరెక్టర్ ఆఫ్ వర్కర్స్ అండ్ అకౌంట్స్ డైరెక్టర్ ఫణిభూషణ్ శర్మ, జాయింట్ డైరెక్టర్లు శైలజా రాణి, రజని, మహమ్మద్ రఫీ, రాంగోపాల్


మానవ హక్కుల కమిషన్‌లో..


దుర్గానగర్‌లో.. మిత్రకృష్ణ, వెంకటేష్, కిశోర్‌కుమార్, నరహరిచారి


గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో డాక్టర్ గోపాల్ ఆధ్వర్యంలో..



PURCHASERS BEWARE

IN RESPECT OF PROPERTY BEARING NO.18-4-42/3/5 & 18-4-42/3/5/A SITUATED AT SULTAN BAGH, SHAMSHEER GUNJ, HYDERABAD.

Public in general is hereby informed that my client Mr.Godavari Shankar Rao S/o. G.Sathaiah R/o. Aliabad Hyderabad filed a suit for specific performance for the execution and registration of sale deed in his favor in respect of property bearing No. 18-4-42/3/5 & 18-4-42/3/5/A total admeasuring 2068.58 Sq.yards in survery Nos.12,13&14 in ward No.18, Block-4, situated at sultan Bagh, Shamsheer Gunj, Hyderabad and also for declaration challenging the validity of registered development agreement cum GPA Doc. No.8228/2021 and also for perpetual injunction, vide.O.S.No.182/2022 which is pending on the file of Hon'ble XXV Addl. Civil Judge CCC Hyderabad against sri.Punamchand shah S/o. Late Anandji shah R/o. Lingampally, Basanth colony, and M/S Rathi Constructions Humayun nagar through his managing partners Sri Murli Narayan Rathi & Sri Srikrishna Rathi sons of Sri Radheshyam Rathi R/o. Esamia Bazar,Hyderabad and a petition for interim injunction is also filed by my client in the said suit which is pending. Recently my client reliably learnt that the above named defendants of the above referred suit are making illegal efforts to deal with the innocent public for the sale of subject matter property under litigation, in the shape of proposed flats and shops and thereby they are trying to collect huge amounts from the prospective purchasers by suppressing the fact of pendency of the above referred legal dispute over the subject matter property.

Therefore the public is cautioned to abstain from entering into any type of transaction in respect of the above mentioned land or its any part with the above named defendants of the above referred suit or through their agents or else they would be put to suffer not only monetary losses but to indulge in legal battle and thereby responsible for all legal consequences arising from the above referred legal proceedings.

Sd/- MOHD. NASRULLAH KHAN, M.A., LL.B. Advocate
CHAMBER AT: ANWAAR MANZIL, # 22-1-918/1&2, SULTANPURA, NOORKHAN BAZAR, HYDERABAD-24.
CELL NO.: 9948625315, E-MAIL: mnkhan1245@gmail.com
Dated: 21-10-2023 Hyderabad, India.













సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9010221230
9010463222
9553955684